# భారత్‌లో
# కాండెన్ విస్తరణకు చర్యలు



**విలేకరులతో మాట్లాడుతున్న అమిత్ పట్నా**

కొరుక్కుపేట: ప్రపంచ వ్యాప్తంగా అల్ట్రా హైనెట్ వర్త్ (యూ హెచ్‌ఎన్ డబ్ల్యూ) లీగసీ ఫ్యామిలీ బిజినెస్‌లో రాణిస్తున్న కాండెన్ ఫ్యామిలీ కనెక్ట్ (సీఎఫ్‌సీ) చెన్నైలో ఈ ఏడాదిగాను తన మొదటి రౌండ్‌టేబుల్ మీట్‌ను గురువారం విజయవంతంగా నిర్వహించింది. కాండెన్ ఫ్యామిలీ కనెక్ట్ డైరెక్టర్ అమిత్ పట్నా మాట్లాడుతూ చెన్నైలో సుమారు రూ.50 వేల కోట్లతో యూహెచ్‌ఎన్ డబ్ల్యూ ఫ్యామిలీస్‌తో కనిష్టంగా ఫ్యామిలీ ఆఫీస్ సెంటర్స్ కలిగి ఉన్నట్లు తెలిపారు. సీఎఫ్‌సీ గ్లోబల్ మెంబర్‌షిప్ నెట్‌వర్క్ వారికి ఒక వేదికగా అనుభూతులు, అభిప్రాయాలు పంచుకునేందుకు వీలు కలిగిస్తుందన్నారు. భారత్‌లో ఫ్యామిలీ ఆఫీసు స్పేస నానాటికీ వృద్ధి చెందుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.